A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 192 గురువారం 15 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## రాజ్య సభ ఎన్నికల్లో పోటీపై చంద్రబాబు

# సంచలన నిర్ణయం.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14:
రాజ్య సభ ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల చివర్లో మూడు స్థానాలకు జరగబోయే రాజ్య సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆయన ప్రకటించారు.ఈ మేరకు పోటీపై టీడీపీ నేతలకు బాబు క్లారిటీ ఇచ్చారు. కాగా, గత కొన్ని రోజులుగా బలం లేకపోయినప్పటికీ టీడీపీ రాజ్య ఎన్నికల్లో పోటీ చేస్తోందని వార్తలు వినిపించాయి. టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్య చౌదరీ సైతం రాజ్య సభ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో రాజ్య సభ ఎన్నికల్లో పోటీపై తెలుగు దేశం పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. బలం లేకపోయినప్పటికీ ఎలా పోటీ చేస్తారని కన్ఫ్యూజన్ నెలకొంది. దీంతో రాజ్య సభ ఎన్నికల్లో టీడీపీ పోటీపై వస్తోన్న వార్తలకు తాజాగా బాబు చెక్ పెట్టారు. రాజ్య సభ ఎన్నికల బరిలో టీడీపీ ఉండటం లేదని ప్రకటించడంతో.. నేతల్లో నెలకొన్న అయోమయానికి ఫుల్ స్టాప్ పడింది.

కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజ్య సభ స్థానాలు ఖాళీ కానున్నాయి. సీఎం రమేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కనకమేడల రవీంద్ర కుమార్‌ల పదవి కాలం ఏప్రిల్ 2తో ముగుస్తుంది. దీంతో ఈ మూడు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 15 వరకు నామినేషన్ల దాఖలకు చివరి తేదీ కాగా.. ఫిబ్రవరి 27వ తేదీన మూడు స్థానాలకు



ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో ఎమ్మెల్యేల బలబలాల ప్రకారం మూడు స్థానాలు అధికార వైసీపీ దక్కనున్నాయి. సీఎం జగన్ ఇప్పటికే ముగ్గురు రాజ్య సభ అభ్యర్థులను ప్రకటించారు. వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి, గొల్ల బాబారావులకు జగన్ పెద్దల సభకు వెళ్లే అవకాశం కల్పించారు. ఈ మేరకు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. వైసీపీకి 155 మంది ఎమ్మెల్యేలు ఉండటంతో వీరి ఎన్నిక ఏక గ్రీవం కానుంది



## గూగుల్, యూట్యూబ్‌లకు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14:
గూగుల్, యూట్యూబ్‌లకు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు కేసులో విచారణ జరిపిన జడ్జిలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.

పోస్టులు అభ్యంతరకరంగా ఉన్నాయని చెప్పినా గూగుల్ , యూట్యూబ్ తొలగించలేదని ఏజీ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు. కోర్టు దేశాలు లేదా అధికారిక ఉత్తర్వులు ఏదో ఒకటి ఉంటే తప్ప తొలగించలేమని గూగుల్ న్యాయవాది కోర్టుకు తెలిపారు.వెంటనే ఈ పోస్టులు తొలగించాలని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో మరికొందరిని ప్రతివాదులుగా చేరుస్తూ అనుబంధ పిటిషన్‌ను ఏజీ శ్రీరామ్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 6 వారాలకు ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది..
https://chat.whatsapp.com/LIHJ07aUWZM9siGD3b3PxG



## చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేష్‌కు జైలు శిక్ష.

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ ఫిబ్రవరి 14:
ప్రముఖ వ్యాపారవేత్త, సినీ నిర్మాత బండ్ల గణేష్ కు బిగ్ షాక్ తగిలింది. ఓ చెక్‌బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టు ఆయనకు సంవత్సరం జైలు శిక్ష విధించింది.జైలు శిక్షతో పాటు రూ.95 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే ఆయనకు గతంలో ఎర్రమంజిల్ కోర్టు కూడా ఆరునెలల జైలు శిక్ష విధించింది. టెంపర్ సినిమాకు కథ అందించిన వక్కంతం వంశీ వేసిన కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు జైలు శిక్షతో పాటు రూ.15,86, 550ల జరిమానా కూడా విధించింది.25 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులో బండ్ల గణేష్ కు కోర్ట్ ఈ శిక్ష విధించింది. వెంటనే బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న గణేష్ కు షరతులతో కూడిన బెయిల్ ను న్యాయస్థానం మంజూరు చేసింది. బండ్ల గణేష్ మొదట చిన్న చిన్న పాత్రలు చేస్తూ టాలీవూడ్ లో సినీ కెరీర్ ను ప్రారంభించాడు. పలు సినిమాల్లో కీలక పాత్రలు చేసాడు. 'ఆంజనేయులు' సినిమా ద్వారా నిర్మాతగా మారాడు. పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్ స్థాపించి 'ఇద్దరమ్మాయిలతో',గబ్బర్ సింగ్', 'బాద్షా',టెంపర్' వంటి చిత్రాలు నిర్మించాడు.

## 41 ఏళ్ల చరిత్రలో రాజ్యసభను కోల్పోయిన టిడిపి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14:
ఏపీలో ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల ముందే జరగనున్న రాజ్యసభ ఎన్నికలు సీఎం జగన్, చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి.మూడు స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఒక్కటైనా గెలుచుకోవాలని టీడీపీ భావించింది. వైసీపీ నుంచి ముగ్గురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేసారు. ఈ ఎన్నికల పైన చివరి నిమిషంలో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో, 41 ఏళ్లల్లో తొలి సారి రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోనుంది.

ఏపీలో రాజ్యసభ ఎన్నికల పైన కొద్ది రోజులుగా ఉత్కంఠ కొనసాగుతోంది. వైసీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి సీఎం రమేష్, టీడీపీ నుంచి కనకమేడల రవీంద్ర కుమార్ పదవ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో ముగ్గురు సభ్యుల నియామకం కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం రాజ్యసభలో కనకమేడల ఒక్కరే టీడీపీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన రిటైర్ అయితే టీడీపీ నుంచి ప్రాతినిధ్యం ఉండదు. దీంతో, కొద్ది నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి ఎన్నికల్లో అనూహ్యంగా ఒక సీటు దక్కించుకున్న టీడీపీ ఈ సారి ఎన్నికల్లోనూ అదే విధంగా ఒక సీటు గెలవాలని ప్రయత్నాలు చేసింది. దీని కోసం వైసీపీలో సీట్లు దక్కని ఎమ్మెల్యేల మద్దతు తీసుకోవాలని భావించింది.

ఒక్కో సభ్యుడు గెలవటానికి 44 మంది ఎమ్మెల్యే మద్దతు కావాలి. టీడీపీకి తమకు ఉన్న 18 మంది కాకుండా, మరో 26 మంది సభ్యుల మద్దతు అవసరం. ఈ దిశగా ప్రయత్నాలు చేసినా కావాల్సిన సంఖ్యలో సభ్యుల సమీకరణ సాధ్యం కాదని గుర్తించారు. దీంతో..రాజ్యసభ ఎన్నికలకు పోటీ చేయకూడదని చంద్రబాబు డిసైడ్ అయ్యారు. ఈ నిర్ణయంతో 41 ఏళ్ల టీడీపీ చరిత్రలో తొలి సారి పార్టీ రాజ్యసభలో ప్రాతినిధ్యం కోల్పోతోంది. వైసీపీ నుంచి ముగ్గురు సభ్యులు ఇప్పటికే రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసారు. వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి, గొల్లా బాబూరావు నామినేషన్లు వేసారు. ఇప్పుడు చంద్రబాబు తాజా నిర్ణయం తో ఈ ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నక కావటం లాంఛనంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. కదలిరా, లోకేశ్ శంఖారావం సభలతో పాటు వివిధ రాజకీయ అంశాలపై నేతలకు సూచనలు చేసారు. వైసీపీ నుంచి ముఖ్యులు టచ్ లోకి వస్తున్నారని చంద్రబాబు చెప్పారు. వచ్చిన అందరినీ తీసుకోలేమని స్పష్టం చేసారు. అన్నీ ఆలోచించే నిర్ణయాలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. పొత్తులు, చేరికల వల్ల పార్టీలో కష్టపడిన నేతలకు నష్టం జరగకూడదని అభిప్రాయపడ్డారు. కష్టపడిన నేతల భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడడానికే ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీలో అమిత్ షా తో భేటీ తరువాత దాదాపు వారం రోజులకు చంద్రబాబు ఉండవల్లి వచ్చారు. పొత్తులు, సీట్ల పైన బీజేపీ తో ప్రాథమికంగా చర్చలు జరిగాయి. బీజేపీ నుంచి పొత్తు పైన స్పష్టత వచ్చిన తరువాత ఉమ్మడి సీట్ల ప్రకటన..మేనిఫెస్టో వెల్లడించనున్నారు. ఈ రాత్రికి పవన్ కల్యాణ్ చంద్రబాబుతో సమావేశం అయ్యే అవకాశం ఉంది

## సీఎం జగన్ ఎన్నికల వరాలు సిద్ధం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14
సిఎం జగన్ ఎన్నికల వరాల ప్రకటనకు సిద్దమయ్యారు. ఇప్పటికే సిద్ధం సభల ద్వారా ఎన్నికల సమరశంఖం పూరించారు. మరో రెండు జాబితాలతో అభ్యర్దుల ఎంపిక ప్రకియ పూర్తి చేయనున్నారు.అటు ప్రతిపక్షాలు పొత్తులతో వస్తున్న వేళ తన సంక్షేమం – సామాజిక న్యాయం తనకు అధికారం నిలబెడతామనే నమ్మకంతో ఉన్నారు. అధికారంలోకి వస్తే అమలు చేసే హామీల ప్రకటన పైన జగన్ తుది కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 18న సిద్దం సభలో ప్రకటించాలని నిర్ణయించారు.

ముఖ్యమంత్రి జగన్ ఈ సారి ఎన్నికలకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రతిపక్షాలు పొత్తులతో వస్తున్న వేళ ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసామని వైసీపీ నేతలు చెబుతున్నారు. నాడు ఇచ్చిన హామీలు దాదాపుగా అన్నింటా మహిళా లబ్దిదారులే ఉన్నారు.నాడు పెన్షన్ రూ 2 వేల నుంచి దశల వారీగా రూ 3వేలకు పెంచుతానని జగన్ హామీ ఇచ్చారు. అదే విధంగా కిందటి నెల జనవరి నుంచి రూ 3వేల చొప్పున వైఎస్సార్ పెన్షన్ కానుక అమలు చేస్తున్నారు. అదే విధంగా మహిళలకు, రైతులకు చెప్పిన విధంగా పథకాలు..రైతు భరోసా అమలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత



ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించినా..బకాయిలు కొంత మేర చెల్లించాల్సి ఉంది. వీటి చెల్లింపు పైన తాజాగా ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ఇప్పటికే టీడీపీ గత మహానాడు సమయంలో సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ మేనిఫెస్టో ప్రకటించింది. దీనిని ఇప్పుడు ప్రతీ ఇంటి బలంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయనే ధీమాతో ఉండటంతో..తాము సంక్షేమంతో ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయింది. ఇక, అమలు చేసే హామీలే ఇస్తాము..హామీ ఇస్తే అమలు చేస్తామనే విధంగా జగన్ వచ్చే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు సిద్దమయ్యారు.

ఈ నెల 18న అనంతపురం జిల్లాలో జరిగే సిద్దం సభలో తన ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. అందులో రైతు రుణమాఫీ ప్రకటన చేస్తారని పెద్ద ఎత్తున పార్టీలో ప్రచారం సాగుతోంది. ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా హామీల ప్రకటనలు ఉంటాయని చెబుతున్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ పైన ప్రకటన చేయమని పలువురు కోరినా..నాడు సాధ్యం కాని హామీ ఇవ్వనని తానే ప్రకటన చేయని విషయాన్ని తాజాగా అసెంబ్లీలో జగన్ గుర్తు చేసారు. ఇప్పుడు జగన్ రుణమాఫీ నిర్దేశిత మొత్తం వరకు చేస్తానని హామీ ఇవ్వటం ఖాయమని భావిస్తున్నారు. సామాజిక పెన్షన్ రూ 3 వేల నుంచి రూ 4వ వేలకు పెంచుతారనే అంచనాలు ఉన్నాయి. అదే విధంగా మహిళా ఓట్ బ్యాంక్ ను ప్రధానంగా నమ్ముకున్న జగన్ మధ్య, దిగువ తరగతి మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించటంతో పాటుగా వారి స్వశక్తి మీద ఎదిగేలా కొత్త ప్రణాళికలను ప్రకటించేందుకు సిద్దం అయ్యారని తెలుస్తోంది.

2019 లో ప్రకటించిన పథకాలను కొనసాగిస్తూనే..వారికి ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందేలా కీలక పథకం ప్రతిపాదన చేయనున్నట్లు సమాచారం. ఉద్యోగ సంఘాలతోనూ త్వరలో ప్రభుత్వం చర్చలు చేయనుంది. వారికి ఐఆర్ ప్రకటన దిశగా నిర్ణయం ఉంటుందని సమాచారం. దీంతో.. అనంతపురం సభా వేదికగా జగన్ ప్రకటించే ఎన్నికల వరాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## సీఎం జగన్‌కు షాక్..

### -టిడిపిలో చేరనున్న వేమిరెడ్డి..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14:
వైనాట్ 175 అంటున్న వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు కోలుకోలేని షాక్ తగలనుందా? గత రెండు ఎన్నికల్లో అండగా ఉంటూ వచ్చిన బిగ్‌షాట్ వైసీపీతో తెగతెంపులు చేసుకోవడానికి రెడీ అయ్యారా?చకచకా మారిపోతున్న పరిణామాలు చూస్తుంటే దానికి అవుననే సమాధానం వస్తోంది. ఆయనేమీ ఆషామాషీ నేత కాదు. దివంగత వైఎస్ అభిమానిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి.. వైసీపీ పవర్‌లోకి రావడంలో కీ రోల్ పోషించిన లీడర్.. ఆయన వస్తానంటే ఏ పార్టీ అయినా రెడ్ కార్పెట్ పరుస్తుంది. అలాంటి కార్పొరేట్ నాయకుడ్ని జగన్ ఒక ఎమ్మెల్యే సీటు విషయంలో ఇబ్బంది పెట్టి.. దూరం చేసుకుంటున్నారంట.. ఇప్పుడా లీడర్ ఏ పార్టీలో చేరి చక్రం తిప్పుతారనే ఆసక్తికరంగా తయారైంది. ఇంతకీ ఎవరాయన? ఆయన బలం ఎంటో?. మీరే చూడండి.



# దామోదరం సంజీవయ్య సేవలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం.

## -భారతదేశ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
కుల రాజకీయాలకు బలైపోయిన మహోన్నతమైన నాయకుడు దామోదరం సంజీవయ్య గారు ఫిబ్రవరి 14, 1921, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, పెద్దపాడు గ్రామంలో మునిదాసు , సుంకలమ్మ గారికి, “మాల” కుటుంబంలో జన్మించారు.. తాను పుట్టిన మూడు రోజుల్లోనే తండ్రిని కోల్పోయినా,, కష్టపడి చదువు కొనసాగించిన ఆయన ఆరోజుల్లోనే మద్రాస్ లా కాలేజీ నుండి,, న్యాయశాఖ విభాగం నుండి లా డిగ్రీ పొందారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో నిలిచారు. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అటు కేంద్ర ప్రభుత్వంలో అనేకమార్లు మంత్రి పదవిని నిర్వహించారు. అదేవిధంగా రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అవడం కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒక చరిత్ర. ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా కేవలం 38 సంవత్సరాల అతి పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత చరిత్ర పుట్టలలో ఆయనకే దక్కింది.

ఆమహానుభావుడు గురించి చెప్పాలి అంటే,, ఆయన స్నేహితుల మాటలు ఇక్కడ చర్చించుకోవాలి సమాజాన్ని కూడా తెలియపరచాలి. ఆయన పెద్దపాడు నుండి కర్నూలు మునిసిపల్ బడికి చిరిగి పోయిన బట్టలు వేసుకుని,, 8 కిలోమీటర్లు నడుచుకుంటూ ప్రతిరోజు స్కూలుకు పోయి రోజూ జొన్న రొట్టెలో కారం వేసుకుని నా వెంట సంచిలో తెచ్చుకొని తినేవారని చాలామంది కర్నూలు పట్టణమునందు ఉన్న పెద్దలు చెప్పే విషయాలు విన్నాము. అలాంటి దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి అవుతాడని ఎవరు కూడా ఊహించి ఉండరు. ఎందుకంటే ఆయన అమోఘమైనటువంటి జ్ఞాన సంపన్నుడు ఆయన జ్ఞానాన్ని గుర్తించినటువంటి వారు జవహర్లాల్ నెహ్రూ ఆయన నిజాయితీ ,నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన ఆయన కష్టమే దామోదర్ దామోదర సంజీవయ్య గారిని ఆ స్థానంలో నిలబెట్టింది. ఆయన మద్రాసులోని లా కాలేజీలో లా చదివే రోజుల్లో ప్రతినెల మెస్ చార్జీలు చెల్లించుట కోసం ఆయన గణిత ఉపాధ్యాయిడిగా పని చేస్తూ ఇక్కడ విద్యార్థులకు ట్యూషన్లు చెపుతూ కష్టపడి చదువుకున్నారు. ఆ మహా మనిషి జీవితంలో

అపజయం ఎరుగని రాజకీయ దురంధరుడు . ఆ సమయంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మద్రాస్ లో లా కాలేజీలో చదివే రోజుల్లోనే స్వతంత్ర సంగ్రామంలో చురుగ్గా పాల్గొని, నెహ్రూ లాంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించిన అపర జ్ఞానవంతుడు ఆదామోదరం సంజీవయ్య అనర్గళంగా మేధావులను ప్రజలను అర్రుతలు ఊగించేలా ఇంగ్లీషులో ప్రసంగించేవారు, అలాంటి గొప్ప వ్యక్తి నెహ్రూ చేత. సంజీవయ్య సార్ అని పిలిపించుకున్నాడు. ఒక తిరుగులేని రాజకీయ నాయకుడిగా, వ్యూహకర్తగా దేశంలో గొప్ప మన్ననలు అందుకున్న సంజీవయ్య గారు, అతి చిన్న వయసులో కాంగ్రెస్ నాయకులుగా ఎన్నో రికార్డులు చరిత్ర సృష్టించి గొప్ప సంస్కరణలు తీసుకోవచ్చారు, విజయాలు సాధించారు.. అందులో కొన్ని.29 సంవత్సరాల వయసులో మొదటిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నిక అయ్యారు.అప్పట్లో అదొక పెద్ద రికార్డుగా నమోదయింది. 31 సంవత్సరాల వయసులో ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వంలో, సి.రాజగోపాలచారి కాబినెట్ లో మంత్రిగా ఎన్నిక అయ్యారు.అదొక చారిత్రాత్మకం

38 సంవత్సరాల వయసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా,, దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా, అతి పిన్న వయసులో ముఖ్యమంత్రి పదవిని పొందిన రాజకీయ నేతగా పేరు ప్రతిష్టలు దక్కించుకున్నారు.ఒంటిచేత్తో 1962 ఎన్నికల్లో కాంగ్రెస్ ని గెలిపించిన సంజీవయ్య గారు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యి కేంద్ర రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. అందులో భాగంగానే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మొదటి దళితుడి కూడా ఆయన సొంతం.1964 సంవత్సరంలో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సంజీవయ్య గారు,కొంతకాలం కేంద్ర ప్రభుత్వంలోని జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్ మంత్రివర్గంలో పరిశ్రమల శాఖ మంత్రిగా, అదేవిధంగా మరికొంతకాలం వాణిజ్య శాఖ మంత్రిగా,తర్వాత ఒకసారి లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో మరోసారి ఇందిరా గాంధి ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, ఎన్నికై, కార్మిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు..



సంజీవయ్య తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు చేస్తూ ఎన్నో కార్యక్రమాలను భావితరాలకు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధత కల్పించారు.ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యాక సంజీవయ్య మొదటిసారి తన తల్లి సుంకలమ్మ ని కలవడానికి వెళ్ళినప్పుడు, అక్కడ నుండి తిరిగి పోతూ ఒక 100 రూపాయలు తల్లి చేతిలో పెట్టారు.ఆ తల్లి 100 తీసుకుంటూ నాకంటే నువ్వు ఉన్నావు, మరి నాలాంటి ఎంతో మంది పేదలకు సహాయం చేయడానికి ఎవరు ఉన్నారు అని ప్రశ్నించింది.. ఆవిడ ప్రశ్న సంజీవయ్య గారి మనసుని ఆలోచింపజేసింది.ఆ ఆలోచన నుండి పుట్టినదే. వృద్ధాప్య పింఛను. దీనిని ప్రభుత్వాలు ఆనాటి నుండి నేటి వరకు కూడా దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత ఆయన పేదల కోసం, బడుగు బలహీన వర్గాలకోసం, కార్మికుల కోసం, తీసుకొచ్చిన పథకాలు భారతదేశ వ్యాప్తంగా రాజకీయాలనే ప్రభావితం చేశాయి.వాటిలో కొన్ని

దేశంలో మొట్టమొదటి వృధాప్య పింఛన్ల పథకం,
దేశంలో మొట్టమొదటి వితంతు పింఛన్ల పథకం,
1960 సంవత్సరంలో దళితులకు రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఎకరాల ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు 14% శాతము నుండి 17 % శాతము పెంచడం, %దీజ% రిజర్వేషన్లు 24% నుండి 38% పెంచి, కాపులకు రిజర్వేషన్లు కల్పించడం.తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ చట్టాలను తొలగించాయి.1961 లో దేశంలోనే మొట్టమొదటిసారి,, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ, లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత పెంచడానికి కారణం అయిన, నిర్బంధ ప్రాథమిక విద్య,, ఉన్నత చదువుల్లో పేద విద్యార్థులకు స్కాలర్షిప్పులు,, మధ్యాహ్న భోజన పథకం లాంటి కార్యక్రమాలను నిర్వహించారు.

1965లో కార్మిక శాఖ మంత్రిగా ఎన్నికయ్యాక, కార్మికులకు బోనస్ ఇచ్చేవిధంగా చట్టం తీసుకోవచ్చారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రక్షణ కోసం, కాంట్రాక్ట్ లేబర్ చట్టం 1970 తెచ్చారు,కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం, ఇప్పుడు ఎంతో మంది కార్మికులకు బాసటగా నిలుస్తున్న ఈఎస్ఐ వ్యవస్థను రూపొందించారు. వీటితో పాటు పాలన వ్యవస్థలో గణనీయమైన మార్పులు పరిచయం చేసారు సంజీవయ్య గారు.వాటిలో కొన్ని ముఖ్యమైనవి అందులో అవినీతి నిరోధక శాఖ, యాంటీ కరప్షన్ బ్యూరో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లు నెలకొల్పారు.ఆంధ్రప్రదేశ్ లో మొదటి ల్యాండ్ సర్వే చేపట్టారు అదేవిధంగా గ్రేటర్ హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినారు.మొదటి లా కమీషన్ ఏర్పాటు చేశారు. నీటి ప్రాజెక్టులను పరిశీలించినట్లయితే అందులో గాజులదీన్నే, వరదరాజుల స్వామి నీటి ప్రాజెక్టులతో రాయలసీమ కి సాగునీరు అందించడం జరిగినది. పులిచింతల,వంశధార ప్రాజక్టుల నిర్మాణంనకు నాంది పలికారు.కళాకారుల కోసం లలిత కళా అకాడెమీ స్థాపన అనేది దేశంలోనే మొట్టమొదటిది.తెలుగుని రాష్ట్ర అధికారిక భాషగా ప్రకటించడం, ఉర్దూని రెండవ అధికారిక భాషగా ప్రకటించడం. సాహసోపేతంగా నిర్ణయాలు తీసుకొని చేశారు.

నీతికి నిజాయితీకి మారుపేరు నిస్వార్థమైన త్యాగజీవి మరుపురాని మహోన్నతుడు సంజీవయ్య రాజకీయంగా అంతటి ఉన్నత పదవులు అనుభవించినా, ఒక పేదవాడిగా సాధారణ మనిషిగా చాలా నిరాడంబర జీవితాన్ని గడిపారు సంజీవయ్య గారు. సంతానము కలిగితే స్వార్థం పెరుగుతుందని ఉద్దేశంతో పిల్లలు ఉంటే వాళ్ళ కోసం సంపద పోగేసే ఆలోచన వస్తుందేమో అని భార్య కృష్ణవేణమ్మ గారిని ఒప్పించి సంతానము కలగకుండా జీవితం గడిపారు సంజీవయ్య. 1967 వ సంవత్సరంలో ఒక ఘోరమైన రోడ్డు ప్రమాదానికి గురైన సంజీవయ్య గారు. తర్వాతి క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురై, 8వ తేదీన 1972 వ సంవత్సరంలో తుదిశ్వాస విడిచారు.అదే రోజు వారి వివాహ వార్షికోత్సవం కావడం ఆశ్చర్యకరమైనటువంటి విషయం.చనిపోయే సమయానికి ఆయనకు మిగిలిన ఆస్తులు పెదపాడు గ్రామంలో ఒక రేకుల కప్పు ఇల్లు,తన హాఫ్ చేతుల కోటు వాటిని దాచుకోవడానికి ఒక రేకు పెట్టె, మరియు భోజనం చేయడానికి ఒక ఇత్తడి పాత్ర, కొన్ని పుస్తకాలు. మిగిలి ఉన్నాయి., ఇది ఆయన సంపద ఆ మహోన్నతుడు ఎంతో వెలకట్టలేని విలువలతో జీవించినటువంటి మహానుభావుడు దామోదరం సంజీవయ్య.

దామోదరం సంజీవయ్య చనిపోయాక వారికి వారసులు ఎవరూ లేకపోవడంతో, ఆయన ఇంటిని అప్పటి కర్నూలు జిల్లా కలెక్టర్ సి.హెచ్ విజయ మోహన్ స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ప్రభుత్వం ఆ ఇంటిని మ్యూజియంగా మారుస్తామని గొప్పగా పత్రిక ప్రకటనలు ఇచ్చారు. మాట ఇచ్చి మరచ్చిపోయిన యంత్రాంగం ప్రభుత్వాలు,అది నేటికీ ఆచరణలో జరగలేదు. చివరకు ఆ కలెక్టర్ కూడా హార్ట్ ఎటాక్ తో అకాల మరణం కూడా చెందారు. మళ్ళీ ఎన్నికలప్పుడు అభ్యర్థులు ఆఇంటి స్థలంలో కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తాము అని మాటలు చెప్పడమే తప్ప ఆచరణలోకి రాలేదు.ఆయన నివాసం నేటికీ శిథిలావస్థలోనే ఉండిపోయింది. ఒకానొక సందర్భంలో రాహుల్ గాంధీ కూడా ఆ ఇంటిని సందర్శించి వారి వారసులను కలవడం జరిగింది. హుస్సేన్ సాగర్ పక్కన సంజీవయ్య సమాధిని ఏర్పాటు చేసి ఆస్థలాన్ని “సంజీవయ్య పార్కగా” పేరుతో నామకరణం ఏర్పాటై చేసినప్పటికీ,అది కూడా రక్షణకు నోచుకోక, అక్కడ నిత్యం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన సంగతి తెలిసిందే. దీనిని ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్పులు చేయాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత కూడా ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి. మరొక విషయం ఏమిటంటే భారత ప్రభుత్వం 2008 సంవత్సరంలో ఫిబ్రవరి 14 న, సంజీవయ్య జయంతి సందర్భంగా, ఆయన ఫోటోతో ఒక పోస్టల్ స్టాంప్ ను గౌరవ సూచికంగా విడుదల చేసింది.దళిత వర్గాల నుండి వచ్చిన నాయకుల పట్ల ప్రభుత్వాల అలసత్వం, నిర్లక్ష్యం ,లెక్కలేని తనం అయ్యింది. కానీ ఇలాంటి గొప్ప విజయాలు సాధించిన శిఖరం, మనసున్న మానవతావాది, ప్రజల పట్ల ప్రేమ కలిగిన నాయకుడు, స్ఫూర్తి ప్రధాత, పేద వర్గాలకు, కులాలకు మతాలకు అతీతంగా, మరియు దళిత జాతికి అత్యధికంగా నిస్వార్థంగా సేవలు అందించడమే కాకుండా.నిస్వార్థంగా నిజాయితీగా బ్రతికిన త్యాగమూర్తి దామోదరం సంజీవయ్య ని కనీసం దళిత జాతులు కూడా గుర్తుంచుకొని గౌరవించుకో కపోవడం చాలా దారుణం ఎందుకంటే మనం సంజీవయ్య ని అధ్యయనం చేయాలి అదేవిధంగా నంద్యాల జిల్లాలో ప్రధాన కూడలిలో దామోదరం సంజీవయ్య విగ్రహము, మరియు మాన్య శ్రీ కాన్సిరాం విగ్రహాలను జిల్లా అధికారులు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడతారని ఆశిద్దాం.

# సీఎం జగన్ కు షాక్.. టిడిపిలో చేరనున్న వేమిరెడ్డి..?

వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి.. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా రిటైర్ కానున్న ఆయన.. నెల్లూరు జిల్లా రాజకీయాలను శాసిస్తుంటారు. గత ఎన్నికల్లో వేమిరెడ్డి అండదండలతో వైసీపీ ఆ జిల్లాలో క్లీన్ స్వీప్ చేయగలిగింది. అన్ని అసెంబ్లీ, ఎంపీ స్థానాలు గెలుచుకుని టీడీపీకి జిల్లా నుంచి ప్రాతినిధ్యమే లేకుండా చేసింది. అదంతా వేమిరెడ్డి చలవే అని నెల్లూరు వైసీపీ నేతలు ఇప్పటికీ చెప్పుకుంటుంటారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడైన వేమిరెడ్డి.. ప్రజలకు చేరువ కావడానికి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. 2015లో నెల్లూరులో వీపీఆర్ వికాస్, వీపీఆర్ విద్య, వీపీఆర్ వైద్య పేర్లతో ఫౌండేషన్లు ఏర్పాటు చేసి.. సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

బడా ఇండస్ట్రియలిస్ట్ అయిన వేమిరెడ్డి.. తనకున్న పరిచయాలతో.. 2014 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పార్టీ అభిమానుల నుంచి వైసీపీ ఫండ్స్ రెయిజ్ చేసిపెట్టారంటారు. ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిఉంటే అప్పట్లోనే వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి మొదట్లేనే రాజ్యసభ స్థానం దక్కేదన్న టాక్ ఉంది. పార్టీ ఓడిపోవడంతో వేమిరెడ్డిని పక్కన పెట్టిన జగన్.. 2016లో విజయ సాయిరెడ్డిని రాజ్యసభకు పంపారు.

దాంతో జగన్‌పై కినుక వహించిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఆ ఏడాది రాజ్యసభ ఎన్నికలకు ముందే వైసీపీకి దూరమయ్యారు. ఈ సమయంలో ఆయన టీడీపీలో చేరడానికి రెడీ అయ్యారు. రాజ్యసభ సీటు ఇస్తామంటే పార్టీలో చేరుతానని వేమిరెడ్డి షరతు పెట్టారు. అవసరం అయితే విజయసాయి పోటీ చేస్తున్న మూడో స్థానానికి పోటీ చేస్తానని, మొత్తం ఎన్నికల నిర్వహణ భారం తానే మోస్తానని వివరించినా.. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు అంగీకరించలేదు. ముందు పార్టీలో చేరండి, పనిచేయండి ఆ తరువాత ఆలోచిద్దాం అనడంతో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వెనక్కు తగ్గాల్సి వచ్చింది. తర్వాత 2018లో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవ్వడంతో.. జగన్ వేమిరెడ్డి పిలిచి మరీ రాజ్యసభకు పంపారు.

రాజ్యసభ సభ్యుడిగా నెల్లూరు జిల్లా వైసీపీ భారాన్ని భుజానికెత్తుకున్న వేమిరెడ్డి 2019 ఎన్నికల్లో పెద్ద ఎత్తున నిధులు సమకూర్చిపెట్టి.. జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు వైసీపీ ఖాతాలో పడేలా కృషి చేశారన్న టాక్ ఉంది. తర్వాత మారుతున్న పరిణామాలతో.. వేమిరెడ్డిని రానున్న ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయించాలని వైసీపీ అధ్యక్షుడు నిర్ణయించారు. ముందు తటపటాయించినా.. తర్వాత షరతులతో దానికి ఒప్పుకున్నారాయన. నెల్లూరు ఎంపీ సీటు పరిధిలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులను మార్చాలని షరతు పెట్టారు. ముఖ్యంగా నెల్లూరు సిటీలో సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీమంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌ని మార్చి తీరాల్సిందేనని ఆయన పట్టుబట్టారంట. దాంతో అనిల్ యాదవ్ నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా షిఫ్ట్ అయ్యారు. ఆ క్రమంలో నెల్లూరు సిటీ సీటుని తాను సూచించిన అభ్యర్థికే కేటాయిస్తారని వేమిరెడ్డి భావించారు. ఆ నమ్మకంతోనే తన భార్య ప్రశాంతిరెడ్డి పేరుతో పాటు, మరో వ్యాపారవేత్త పేరును ప్రతిపాదించారు. అయితే అక్కడే నెల్లూరు రాజకీయం మారిపోయింది. వైసీపీలో కుదుపుకు కారణమైంది.

వేమిరెడ్డి ప్రతిపాదనలను పక్కన పడేసిన వైసీపీ పెద్దలు.. నెల్లూరు సిటీ అభ్యర్థిగా నెల్లూరు డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్‌ను ఖరారు చేశారు. ఖలీల్ అహ్మద్ అనిల్‌యాదవ్ అనుచరుడు.. ఆ మాజీ మంత్రే ఖలీల్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించారు. దాంతో జిల్లా వైసీపీ అధ్యక్ష బాధ్యతలు కూడా చూస్తున్న వేమిరెడ్డి హర్ట్ అయ్యారు. జిల్లా పార్టీ ప్రెసిడెంట్ అయిన తనకు మాట కూడా చెప్పకుండా నెల్లూరు సిటీ అభ్యర్థిని ఖరారు చేయడంతో.. ఫ్యామిలీతో కలిసి జిల్లానుంచి సడన్‌గా మాయం అయిపోయారు.

నెల్లూరు ఎంపీగా పోటీ చేయనున్న తనని.. ఖలీల్ గురించి ఎలాంటి అభిప్రాయం అడగకుండా.. కేండెట్‌గా ప్రకటించడాన్ని అవమానంగా భావించిన వేమిరెడ్డి.. అప్పటినుంచి అలకబూనారు. వైసిపి నాయకులకు.. తన అనుచరులకూ.. ఎవరికి అందు బాటులో లేకుండా సైలెంట్ అయిపోయారు. వైసిపి ముఖ్య నాయకులు ఫోన్లు చేసినా స్పందించడం లేదంట. అయితే తర్వాత రాజ్యసభ సమావేశాల్లో కనిపించారు. పార్లమెంట్ సమావేశాల టైంలో అక్కడకి వెళ్లిన జగన్‌కు ముఖం చాటేశారంట.

మరోవైపు అటు వైసిపి రాష్ట్ర నాయకులు వేమిరెడ్డిని మళ్లీ బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ వేమిరెడ్డి మాత్రం మెట్టు దిగడం లేదంట. ఇలాంటి పరిస్థితుల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు. వైసీపీలోనే కొనసాగుతారా.. లేక పార్టీ మారతారా అని అటు రాజకీయ వర్గా ల్లోనూ.. వైసీపీలోనూ.. ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వైసీపీపై అసంతృప్తితో తన దారి తాను చూసుకునే పనిలో పడ్డారు. మరోవైపు నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కూడా పార్టీ మారతారన్న ప్రచారం జరుగుతోంది.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీ నుంచి బయటకు వెళ్లడంతో.. ఆదాలరి నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌గా నియమించారు. అక్కడి నుంచే పోటీ చేస్తారని పార్టీ పెద్దలు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా ఆయన కార్యకలాపాలను నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ, ఈయన టీడీపీలోకి వెళ్తున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఆ పుకార్లను ఖండిస్తూ వస్తున్నారు. తాజాగా తాను వైసీపీని వీడటం లేదని స్పష్టం చేసిన నెల్లూరు ఎంపీ.. వేమిరెడ్డి, మాగుంటలు తమ పార్టీపై ఆగ్రహంతో ఉన్నట్లు వెల్లడించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వైసీపీపై ఆగ్రహంతో ఉన్న వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీ పెద్దలతో టచ్‌లోకి వెళ్ళారని.. అటు బీజేపీ నాయకులు కూడా వేమిరెడ్డితో చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. దీంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ మారడం పక్కా అన్న అభిప్రాయం అందరిలో వ్యక్తం అవుతుంది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్‌లో చంద్రబాబునాయుడుని కలిసినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి బరిలోకి దిగే దిశగా వారి చర్చలు జరిగాయంట.

అలాగే వేమిరెడ్డి సతీమణి ప్రశాంతికి కూడా కోవూరు టీడీపీ టికెట్ కన్‌ఫర్మ్ అయిదంటున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్య నేతలు కూడా ఎంపీ వేమిరెడ్డిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నా.. ఆయన సైకిల్ ఎక్కేందుకే సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల వైసీపీలోని కొందరు ముఖ్య నేతలు కూడా వేమిరెడ్డి వెంట సైకిల్ ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారంట. మంచి రోజు చూసుకొని అతి త్వరలోనే వేమిరెడ్డి ఆయన టీం పసుపు కండువా కప్పుకుంటారంటున్నారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలని దూరం చేసుకున్న వైసీపీకి. వేమిరెడ్డి కూడా దూరమైతే కోలుకోలేని దెబ్బే అంటున్నారు.

# జాతీయ రహదారి భూసేకరణ పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోండి.

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 14:
జాతీయ రహదారులు 340సి, 340బి, 167కె లకు సంబంధించి భూ సేకరణ జరిగి అవార్డు ఎంక్వయిరీ పూర్తయిన వాటికి పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్ లో జాతీయ రహదారుల భూసేకరణ, పరిహార చెల్లింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 340సి (కర్నూలు నుండి దోర్నాల వరకు) జూపాడు బంగ్లా, పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాల మీదుగా వెళ్లే 220.6819 హెక్టార్ల భూసేకరణ పూర్తయి.... సంబంధిత రైతులకు పరిహారం చెల్లించామని పెండింగ్లో ఉన్న పరిహార చెల్లింపుకు సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
జాతీయ రహదారి 167 కె (నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు) నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోయిలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారికి సంబంధించి 187.9493 హెక్టార్ల భూములకు అవార్డు ఎంక్వయిరీ పూర్తిఅయిందని... ఇంకా రావలసిన రిపోర్టులు త్వరితగతంగా తెప్పించుకోని అవార్డులు పాస్ చేయవలసిందిగా నేషనల్ హైవే కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే (కల్వకుర్తి నుండి నంద్యాల వరకు)కొత్తపల్లె, ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు మరియు నంద్యాల మండలాల మీదుగా వెళ్లే 251.03 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్ లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతంగా పూర్తిచేయాలని కార్య నిర్వహణాధికారిని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారి 340%దీ% (సోమయాజులపల్లె నుండి డోన్ వరకు) బేతంచెర్ల మరియు డోన్ మండలాల మీదుగా వెళ్లే 54.08



హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్ లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతంగా పూర్తిచేయాలని కార్య నిర్వహణాధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఏపీఆర్డీసీ కార్యనిర్వహణాధికారి శంకర్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ అధికారి సుబోధ్, నేషనల్ హైవే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 10 వార్డులోని ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అనుచరులు టిడిపిని వీడి నేడు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక...

**యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముకలని రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి.. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి...**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు యువత ఆకర్షితులు కావడం ఈ సేవా కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం ఉండాలన్న సదాశయంతో వైఎస్ఆర్ పార్టీలోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 10 వార్డు లో 150 మంది యువకులు కౌన్సిలర్ మజీద్ వైసీపీ నాయకులు ఆర్ల వెంకటస్వామి, ఘట్టాల్ నగర్ కాద్రి, ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి ప్రేమతో సాదరంగా ఆహ్వానం పలికారు.యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముకలాంటివారని రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి.. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పిలుపు నిచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవా సమితి ద్వారా చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులు కావడం, ప్రత్యేకంగా యువత పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందని, పార్టీకి వెన్నెముకలా యువత పనిచేయాలని కోరారు. సత్సంకల్పంతో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి వైయస్సార్ పార్టీ, శిల్పా కుటుంబంలో వీరంతా సభ్యులని, ఒక కుటుంబంగా కలసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జగనన్న పై శిల్పా కుటుంబం పై నమ్మకంతో వచ్చిన ప్రతి యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రాను ఎన్నికల్లో యువత యొక్క సత్తా ఏంటో చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాఫర్, ఇలియాస్ ,ఫైరోజ్ ,సలీం, అప్రోజ్, మన్సూర్, ఫరూక్, కరిముల్లా, జమాల్, మా భాష, అక్బర్, జాఫర్, కాజా, ఇర్ఫాన్, సైఫుల్ల, భాష ,అభిబ్ ,ఇమ్రాన్, మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు

# జేఏసీ ఆధ్వర్యంలో పత్తికొండలో భారీ ర్యాలీ...

## -ఆర్డీఓ రామలక్ష్మి కి అర్జీ అందజేసిన జేఏసీ నాయకులు
## - కాంట్రాక్ట్ ఉద్యోగులు పించన్ దారుల వికృత వర్ధిల్లాలి

పత్తికొండ ఫిబ్రవరి 14
ఫిబ్రవరి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇవ్వాల్సిన ఒకాయిలు జిపిఎఫ్ ఏపీజిఎస్ఐ పిఆర్సి డిఎ ఆరియర్స్ వెంటనే విడుదల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు భారీ చేయాలన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. తీవ్ర మెడికల్ బిల్స్ గత 4 ఏళ్ల నుంచి ఇవ్వాల్సిన ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది టీఏడీఏలను ఇవ్వక పోవడంతో ఉద్యోగులు కుటుంబాలను నెట్టుకొని రాలేక ఆర్థిక చెప్పుకోలేని విధంగా ఇబ్బందులు ఇబ్బందులతో నరకం చూస్తు న్నారు. ఉద్యోగుల పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు మధ్యలోనే చదువులను మానేస్తున్నారు. సరెండర్ లీవులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు బిడ్డలకు పెళ్లిళ్లు చేయలేక అప్పులు పాలైన మినిమం పే స్కేల్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఉద్యోగులు ఎందరో ఉన్నారు. రావాల్సిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలిని డబ్బులు సకాలంలో రాక పోవడంతో ఉద్యోగులు చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్టీసీ కార్మికులు ఎన్నో రకాల





కష్టాలు ఇబ్బందులు పడతారన్న ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ స్యలను విషయం అందరికీ తెలిసిన విషయమే. పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం బుధవారం కర్నూలు జిల్లాలోని నియోజకవర్గ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీచర్స్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో జేఏసీ ఫెడరేషన్ సంఘాల నాయకులు ఎస్టియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని యుటిఎఫ్ ఏపీటీఎఫ్ పిఆర్టియు ఏపీఎన్జీవో విజయ వంతంగా నిర్వహించారు. రాష్ట్ర జేఏసీ పింఛన్దారుల సంఘం నాయకులు టి ఎండి పిలుపు మేరకు నియోజకవర్గ జేఏసీ సంఘం హుస్సేన్ జయరాముడు ప్రతాప్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆఫీసులల్లో నల్ల బాడ్జీలు ధరించి సోమన్న శ్రీనివాసులు భీమలింగప్ప ఏపీ ఎన్జీవో నిరసన వ్యక్తం చేశారు. సమస్యలపై ఆర్డిఓ నాయకులు వెంకటరమణ బడ్లయ్య వీరన్న కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ వేంకటేశ్వర్లు రెవెన్యూ అసోసియన్ సభ్యులు ఆఫీసర్ నాగభూషణం కు వినతి పత్రం బాబు వీరేష్ సందీప్ వీఆర్వోలు విఆర్ఎలు అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు దేవయ్య భూషయ్య సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు నాయక్ బాషా కేశన్న ఆర్టీసీ కార్మికులు నాగరాజు దాచుకొన్న డబ్బులను ప్రభుత్వం వెంటనే హరున బాషా బాషా వలి రాజు పాల్గొన్నారు.

# ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయండి

## వామపక్ష కార్మిక సంఘాలు రైతు సంఘాలు

ఆస్పరి ఆస్పరి
ఆస్పరి స్థానిక సీపీఐ కార్యాలయంలో ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి హనుమంతు హాజరై వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకంగా విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు గ్రామీణ భారత్ బంద్ ని జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికుల శాపంగా మారిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని మానుకోవాలని కాంట్రాక్టు విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని ఈ స్కీమును పట్టణాలకు విస్తరించాలని పని దినాలను పెంచి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గించవద్దని స్కీం వర్కర్లు ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టి ఉపాసనమరించుకోవాలని నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్లు తో ఈ నెల 16వ తేదీన గ్రామీణ ప్రాంత భారత్ బంద్ ను జయప్రదం చేయాలని రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు ప్రజా సంఘాల నాయకులు వామపక్ష పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శిలు రంగన్న రంగస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ బ్రహ్మయ్య సిపిఐ సీనియర్ నాయకులు అంజన్నయ్య ఉరుకుందప్ప ఏఐవైఎఫ్ నాయకులు బాలు పడేసాబ్ తదితరులు పాల్గొన్నారు



# 17న ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు...

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపీ రెడ్డి.
ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14: నంద్యాల పట్టణం ఈనెల 17న ఉమ్మడి కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలిక ఎంపిక పోటీలు నంద్యాల పట్టణం నూనెపల్లె మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపీ రెడ్డి . చైర్మన్ ఎమ్మెల్యే ఆర్థర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు , ఎంపీగా ప్రక్రియలో భాగంగా క్రీడాకారులు 55 కేజీల లోపు బరువు ఉండాలి. 2008 మార్చ్ 19 వ తేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలి కబడ్డీ ఎంపిక పోటీలకు వచ్చేటటువంటి జనన ధ్రువీకరణ పత్రం, మరియు ఆధార్ కార్డుతో ఈనెల 17న ఉదయం 10 గంటలలో ఎంపిక పోటీల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపి రెడ్డి తెలిపారు , ఈ సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలో ఎంపికైనటువంటి క్రీడాకారులు గుంటూరులో జరగబోయే 33వ కబడ్డీ సబ్ జూనియర్ చాంపియన్షిప్ లో పాల్గొంటారని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఇతర వివరాల కోసం 9849548926,9704098059,9441243601, ఈ నెంబర్లను సంప్రదించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపీ రెడ్డి కోరారు,

# 4178 కోట్లతో ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్చువల్ గా శంఖుస్థాపన.

## -కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 14:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు పరిశ్రమలకు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వర్చువల్ విధానంలో శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. సుమారు రూ. 4,178 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్లు ఏర్పాటు అవుతున్నాయి. ముఖ్యంగా బిర్లా గ్రూప్, రిలయెన్స్ ఎనర్జీ, హెల్లా ఇన్ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్, ఏపీఐఐసీ,ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ లకు చెందిన పలు ప్రాజెక్ట్లకు వర్చువల్గా మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఏ పద్మజ పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటాం.

## -జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 14:
రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఓటర్ల జాబితా, స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి శివరామిరెడ్డి, బిజెపి పార్టీ తరఫున అభిరుచి మధు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ఆర్జిఎం కాలేజ్ ఓట్ల లెక్కింపు కేంద్ర నిర్వహణకు ఆక్షేపించడంతో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అనుకూలంగా ఉన్నాయని... వీటిపై కూడా ఆక్షేపణలు ఎదురైతే కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్ల జాబితాలో ఫారం 6,8 ద్వారా కొత్తగా నమోదు, సవరణలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాబితాలో తొలిగింపు కు సంబంధించి నివేదికలు కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
తొలి దళిత ముఖ్యమంత్రివర్యులు శ్రీ దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ వి.సి హాల్ నందు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో నిర్వహించిన ప్రజా సంఘ నాయకులు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు ,ఆర్డీవో , సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ,అధికారులు ,,బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ,విద్యార్థి ,యువజన ,సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు కొమ్ము పాలెం శ్రీనివాసులు, వివిధ ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గోస్పాడు మండల పరిదిలో 6కోట్ల 22లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల పరదిలోని గోస్పాడు, చింతకుంట్ల, జూలేపల్లే నెహ్రూనగర్, తేళ్లపురి గ్రామాలలో బుధవారం 6కోట్ల22లక్షల వ్యయంతో 9 వ్యవసాయ సహకారం సంఘం... బహుళ ప్రయోజన సౌకర్యాల గోడౌన్ల మరియు గోస్పాడులో 35లక్షలతో సచివాలయం, 47లక్షలతో స్త్రీశక్తి భవన్ లను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, తదితర నాయకుల ఆద్వర్యంలో ప్రారంభించారు. రైతు సోదరులు ఈ బహుళ ప్రయోజన గోడౌన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గోస్పాడు మండల పరిదిలో 5కోట్ల40లక్షల వ్యయంతో నేడు వ్యవయాస



సహకారం సంఘం బహుల ప్రయోజనాల సౌకర్యాల గోడౌన్లను తొమ్మిది ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ గోడౌన్లను ప్రారంభించడం ద్వారా రైతులు పండించిన పంట దిగుబడులను నిల్వ చేసుకోవడానికి ఆయా గ్రామాలలో సమీప గ్రామాలలో గోడౌన్ల సౌకర్యం ఉండటం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రైవేట్ గోడౌన్లను ఆశ్రయించవలసిన అవసరంలేకుండా



సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోడౌన్లలో పంట దిగుబడులను నిల్వచేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామలకు చెందిన సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ నాయకులు పుల్లయ్య, సుబ్రమణ్యం, కాంతారెడ్డి, పార్థసారధిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డి శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండారెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సి పి ఆర్ ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 14:
మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సి పి ఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మహానంది మండల రెడ్ క్రాస్ చైర్మన్ అమర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, (రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తిరుపతిలో మూడు రోజులు పాటు సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ పొందిన) రెడ్ క్రాస్ శిక్షకురాలు/ట్రైనర్ కందుల హరిప్రియ పాల్గొని తొమ్మిది,పదో తరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ట్రైనర్ హరిప్రియ సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ పై పిల్లలకు వివరిస్తూ రోడ్డు ప్రమాదాలలో గాని , ఎక్కడైనా ఒక వ్యక్తి సడన్గా స్పృహతప్పి పడిపోయినప్పుడు సిపిఆర్ అవసరం ఉంటుందని, ముందుగా పేషంటుకు గాయాలు ఏమైనా అయినయా లేదా అని పరిశీలించాలని అలాగే స్పృహ తీసుకుంటున్నాడా లేదా గమనించాలని అవసరమైతే ఒకటికి రెండుసార్లు గట్టిగా పిలవాలని అప్పటికి స్పందించకపోతే అతని షర్టు గుండీలు బెల్టు లాంటివి లూజ్ చేసి ఒక పరిశుభ్రమైన ఇబ్బందికరము లేని స్థలంలో పడుకోబెట్టి సిపిఆర్ పై అవగాహన ఉండే వాళ్ళని ఇద్దరినీ సహకరించమని అడగాలి, ఒకవేళ అలాంటి వారు ఎవరూ లేకపోయినా ముందుగా ఒకరిని అంబులెన్స్ కు ఫోన్ చేయమని చెప్పి మనము సిపిఆర్ మొదలుపెట్టాలని విద్యార్థులకు వివరంగా చెప్పడంతో పాటుగా సిపిఆర్ బొమ్మ పైన అలాగే విద్యార్థులతో సిపిఆర్ ను ఎలా చేయాలో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ మహానంది రెడ్ క్రాస్ సభ్యులు స్వాములు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబామ్మ,పద్మనాభం, వసుంధర, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముక రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి.

**–ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు యువత ఆకర్షితులు కావడం ఈ సేవా కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం ఉండాలన్న సదాశయంతో వైఎస్ఆర్ పార్టీలోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 10 వార్డు లో 150 మంది యువకులు కౌన్సిలర్ మజీద్ వైసీపీ నాయకులు ఆర్ల వెంకటస్వామి, ఘట్టాల్ నగర్ కాద్రి, ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి ప్రేమతో సాదరంగా ఆహ్వానం పలికారు. యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముకలాంటివారని రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి.. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పిలుపు నిచ్చారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవా సమితి ద్వారా చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులు కావడం, ప్రత్యేకంగా యువత పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందని, పార్టీకి వెన్నెముకలా యువత పనిచేయాలని కోరారు. సత్సంకల్పంతో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి వైయస్సార్ పార్టీ, శిల్పా కుటుంబంలో వీరంతా సభ్యులని, ఒక కుటుంబంగా కలసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.



జగనన్న పై శిల్పా కుటుంబం పై నమ్మకంతో వచ్చిన ప్రతి యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రాను ఎన్నికల్లో యువత యొక్క సత్తా ఏంటో చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాఫర్, ఇలియాస్ ,ఫైరోజ్ ,సలీం, అఫ్రోజ్, మన్సూర్, ఫరూక్, కరిముల్లా, జమాల్, మా భాష, అక్బర్, జాఫర్, కాజా, ఇర్ఫాన్, సైఫుల్ల, భాష ,అభిబ్ ,ఇమ్రాన్, మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం మెటీరియల్‌తో 100% ఉత్తీర్ణత సాధిద్దాం.



**–ఎమ్మెల్సీ ఇసాక్ భాష.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో.
పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ మీడియం యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా, పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్ను రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రూటా వారి ఆధ్వర్యంలోబుధవారం ఎమ్మెల్సీ ఇషాక్ భాషా తన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ...మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఈ క్రమంలో పదవ తరగతి ఉర్దూ మీడియం మెటీరియల్ ఎంతో బాగుందని ఇది 100% ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని దీనికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మన నంద్యాల జిల్లాకు 100% రిజల్ట్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు.
రియాసతి ఉర్దూ టీచర్స్ టీచర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు , ఎం.వి .జమాన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఉర్దూ మీడియం విద్యార్థుల సౌకర్యం కోసం సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆంధ్ర ప్రదేశ్ వారితో మాట్లాడి ప్రతి సంవత్సరం మనకు ఉర్దూ మీడియం మెటీరియల్ రావడానికి కృషి చేస్తున్నారని దీనికి దీనివల్ల ఉర్దూ మీడియం చదువుతున్న విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని , అందుకు ఎమ్మెల్సీ , ఇసాక్ భాష గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
రూట నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి భాష మాట్లాడుతూ రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రంలోని దాదాపు 23 జిల్లాలో ఉర్దూ భాష అభివృద్ధి మరియు ఉర్దూ ఉపాధ్యాయ విద్యార్థుల కొరకు ఎంతో కృషి చేస్తుందని ముఖ్యంగా నంద్యాల జిల్లాలో ఉర్దూ టీచర్స్ మరియు ఉర్దూ విద్యార్థుల కొరకు మన ఎమ్మెల్సీ చేస్తున్న కృషిని కొనియాడారు.
ఈ సందర్భంగా రూట నాయకులు షేక్ జానీ భాష మరియు షేక్ అనీఫ్ ఎమ్మెల్సీ , ఇసాక్ భాషా కి శాలువాతో సన్మానించి రూట డైరీ ని బహూకరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో భయం పోగొట్టి, ఆత్మస్థైర్యం నింపడం కోసమే మోడల్ పరీక్ష.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మోడల్ పరీక్ష క్వశ్చన్ పేపర్ విడుదల చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు, శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, మేఘన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహా రెడ్డి, ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐ ఎస్ ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్
నంద్యాల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్ష నిర్వహించడం జరిగింది. పదవ తరగతి మోడల్ పరీక్ష క్యూస్షన్ పేపర్ ను ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడుచే విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్ అధ్యక్షత వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు , శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, మేఘన కోచింగ్ డైరెక్టర్ జయసింహా రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయ్ లు హాజరు కావడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్



ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులలో భయం వెళ్ళగొట్టేందుకు పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుతా ఉంది అన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుంది ఆ భయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు. ఇప్పుడున్న విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ సమాజాన్ని ఒక విద్యార్థి మార్చగలడు, ఈ సమాజాన్ని ఒక పెన్ను మార్చగలదు ఈ సమాజాన్ని ఒక పుస్తకం



మార్చగలదు ఈ సమాజాన్ని ఒక టీచర్ మార్చగలడు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రస్తుత విద్యాభ్యాసంలోనే చదువుతోపాటు ఈ సమాజంలో జరుగుతున్న అవినీతిని కూడా ఏదైనా తప్పులు కానీ మనం ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. 2024 లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక విద్యార్థులు కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నాయకులు షాబీర్మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

బెల్లంకొండ
బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత,శ్రీ శంభులింగేశ్వర స్వామి యంత్ర విగ్రహ జీవధ్వజ విమాన శిఖర ప్రతిష్ట మరియు శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అంకమ్మ తల్లి పోతురాజు నాగమయ్య స్వామి నూతన



దేవాలయ యంత్ర, విగ్రహ విమాన శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్రావు మాట్లాడుతూ శ్రీ శంభులింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజలందరూ సు:ఖ శాంతులతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,భక్తులు పాల్గొన్నారు

# ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఘనంగా వసంత పంచమి వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:.
నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ లో గల ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ జి లక్ష్మీకాంత్ రెడ్డి గారు మరియు పాఠశాల డైరెక్టర్ మురళీనాథరెడ్డి డాక్టర్ కవిత కళ్యాణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం వల్ల ఆ సరస్వతీదేవి కరుణ కటాక్షాలు మెండుగా ఉంటాయని మంచి శుభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ నిర్మల దేవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.